ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.06.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక స్థైర్యాన్ని అందించే వ్యవస్థలను, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. నీట్ పరీక్షలకు ముందు మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) తల్లిదండ్రులను , అభ్యర్థులను కోరింది. పునః పరీక్షకు సంబంధించి ఎలాంటి పేపర్ లీక్ కాలేదని స్పష్టం చేసింది.
3. 2030 నాటికి 26 మిలియన్ హెక్టార్ల భూమిని పునరుద్ధరించాలన్న లక్ష్యానికి గాను, మనదేశం ఇప్పటికే 21.76 మిలియన్ హెక్టార్ల భూమిని పునరుద్ధరణకు ప్రయత్నాలు చేస్తున్నామని పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తెలిపారు.
4. లక్నో వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న రెండో వన్డేలో భారత జట్టు 49.5 ఓవర్లలో అన్ని వికెట్లను కోల్పోయి 402 పరుగులు చేసింది.

**REV EVE PM G7 DAY 2**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఫ్రాన్స్‌లోని ఎవియాన్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సమావేశంలో "అందరి ప్రయోజనం కోసం సమతుల్య , సమ్మిళిత సుస్థిర ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం" అనే ఇతివృత్తంతో ఒక కీలకమైన కార్యవర్గ సమావేశంలో ప్రసంగించారు. తన ప్రసంగంలో , అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక స్థైర్యాన్ని అందించే వ్యవస్థలను అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆఫ్రికా, లాటిన్ అమెరికా పసిఫిక్ ద్వీప దేశాలను అనుసంధానించే కనెక్టివిటీ ప్రాజెక్టులను కూడా ఆయన ప్రతిపాదించారు. కనెక్టివిటీ వాణిజ్యాన్ని వేగవంతం చేయడానికి అంతర్జాతీయ సమీకరణ భాగస్వామ్యం (IMPACT) ఏర్పాటు చేయాలని కూడా ప్రధానమంత్రి సూచించారు , దీనిలో జీ7 దేశాల మూలధనానికి , భారత్ ప్రతిభను జోడించి , దక్షిణార్ధ దేశాల యాజమాన్యంలో ఉండాలే చూడాలని సూచించారు.

NSD

**PM G7 DAY 2 : TRUMP TALKS**

ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ 7 శిఖరాగ్ర సమావేశంలో భాగంగా , ప్రధానమంత్రి మోదీ తన రెండవ రోజు పర్యటనలో భాగంగా ఈరోజు పలు ఉన్నత స్థాయి కార్యక్రమాలలో పాల్గొన్నారు. కాగా ఈ సాయంత్రం జరగనున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఆయన సమావే శమై ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్నారు. వీరి చివరి సమావేశం గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో వాషింగ్టన్ డి.సి.లో జరుగగా , చాలా కాలం తర్వాత ఇరువురి నేతల మధ్య జరగనున్న మొట్టమొదటి ముఖాముఖి సమావేశం ఇదే. అంతకముందు

కృత్రిమ మేధ సురక్షితమైన , వేగవంతమైన సమర్థవంతమైన విస్తరణను నిర్ధారించడం" అనే అంశంపై జరిగిన వర్కింగ్ లంచ్‌లో కూడా మోదీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జీ 7 నాయకులు, భాగస్వామ్య దేశాలు ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు పాల్గొని , డిజిటల్ ఆవిష్కరణల భవిష్యత్తు, బాధ్యతాయుతమైన ఏఐ అభివృద్ధిపై చర్చించారు. కాగా, G7 సదస్సు సందర్భంగా, ప్రధాని మోదీ యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ , జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌లతో ద్వైపాక్షిక సమావేశాలలో పాల్గొన్నారు. కాగా నిన్న ప్రధానమంత్రి మోదీ పలువురు ప్రపంచ నాయకులతో వరుస ద్వైపాక్షిక కార్యక్రమాలలో పాల్గొన్నారు

NSD

**PM-DEFENCE**

గత దశాబ్ద కాలంలో స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో పాటు ఆవిష్కరణలు, సాంకేతికత, స్వదేశీ తయారీ రంగాల బలాన్ని ఉపయోగించుకోవడంతో, దేశ రక్షణ సామర్థ్యాలు గణనీయమైన మార్పులకు లోనయ్యాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. వాయు , భూతల, జల రంగాలలో దేశం తన రక్షణ సామర్థ్యాలను ఎలా బలోపేతం చేసుకుందో , స్వదేశీ సాంకేతికతలను ఎలా అభివృద్ధి చేసిందో , స్వయం సమృద్ధి, జాతీయ భద్రత కోసం ఎలాంటి బలమైన పునాదిని నిర్మించిందో వివరిస్తూ 'MyGov' పోర్టల్ లోని సమాచారాన్ని తన సామాజిక మాధ్యమ ఖాతాలో ప్రధానమంత్రి పంచుకున్నారు.

NSD

**G7 GLOBAL STABILITY**

ప్రపంచ స్థిరత్వం , భద్రతా సహకారం , అంతర్జాతీయ వ్యవస్థీకృత నేరాలను ఎదుర్కొనే ప్రయత్నాలపై దృష్టి సారిస్తూ G7 దేశాధినేతలు పలు ప్రకటనలను ఆమోదించారు. తమ ప్రకటనలో , అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో అమెరికా, ఇరాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందాన్ని G7 నాయకులు స్వాగతించారు. హోర్ముజ్ జలసంధి గుండా సురక్షితమైన సముద్రయానం ప్రాముఖ్యతను తెలియపరిచారు. ప్రాంతీయ భద్రతను బలోపేతం చేసే చర్యలకు మద్దతు తెలిపారు. మరో ప్రకటనలో , మాదకద్రవ్యాల అక్రమ రవాణాను జాతీయ భద్రత , ప్రజారోగ్యం, ఆర్థిక స్థిరత్వానికి పెరుగుతున్న ముప్పుగా అభివర్ణిస్తూ , దానిపై చర్యలను ముమ్మరం చేయటానికి G7 దేశాలు తీర్మానించాయి.

NSD

**REV. NTA DG-NEET**

నీట్ పరీక్షలకు ముందు మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) తల్లిదండ్రులను , అభ్యర్థులను కోరింది. రీ-ఎగ్జామ్ పేపర్‌ను పంచుకుంటామని చెబుతూ , టెలిగ్రామ్‌లో మోసగాళ్లు 14 వేల నుంచి 25 వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తూ ఛానెళ్లను నడుపుతున్నారని ఎన్‌టీఏ ఒక సామాజిక మాధ్యమం పోస్ట్‌లో తెలిపింది. పునః పరీక్షకు సంబంధించి ఎలాంటి పేపర్ లీక్ కాలేదని స్పష్టం చేసింది. పరీక్షకు ముందు జరిగిన చాట్‌లను చూపిస్తూ నకిలీ “రుజువు” వీడియోలు కూడా ప్రచారం చేయటం జరుగుతోందని పేర్కొంది.

బైట్ అభిషేక్ సింగ్

NSD

**REV BHUPENDER-DESERTIFICATION AND DROUGHT**

2030 నాటికి 26 మిలియన్ హెక్టార్ల భూమిని పునరుద్ధరించాలన్న లక్ష్యానికి గాను, మనదేశం ఇప్పటికే 21.76 మిలియన్ హెక్టార్ల భూమిని పునరుద్ధరణ ప్రయత్నాలు చేస్తున్నామని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఈరోజు తెలిపారు. న్యూఢిల్లీలో 'ప్రపంచ ఎడారీకరణ , కరువు నిర్మూలన దినోత్సవం 2026' సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసగించారు. ఈ ఏడాది దినోత్సవ ఇతివృత్తం , పచ్చిక భూములను గుర్తించడం . గౌరవించడం. పునరుద్ధరించడంపై మంత్రి మాట్లాడుతూ , 'ఇండియా ఎడారీకరణ భూ క్షీణత అట్లాస్ 'ను గురించి తెలియజేశారు. దేశ భౌగోళిక విస్తీర్ణంలో సుమారు 29 శాతం భూ క్షీణత , ఎడారీకరణతో ప్రభావితమైందని భూపేందర్ యాదవ్ తెలిపారు.

**BYTE- BHUPENDER YADAV**

NSD

**SHAH-INDIA SECURITY**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అధికారంలో ఉండగా, పౌరులను కాపాడుతూ శత్రువులపై విరుచుకుపడే భద్రతా కంచుకోటగా దేశం పునర్నిర్మాణం జరిగిందని హోం మంత్రి అమిత్ షా అన్నారు. సర్జికల్ స్ట్రైక్ , వైమానిక దాడులు , ఆపరేషన్ సింధూర్ వంటి ఆయుధబలంతో సరిహద్దు ఆవలి శత్రువులపై ప్రతిస్పందించడం , ఆర్టికల్ 370ని రద్దు చేయడం , నక్సలిజాన్ని నిర్మూలించడం, దేశంలోని ఈశాన్య రాష్ట్రాల్లో 12కు పైగా ఒప్పందాలతో అంతర్గత

భద్రతను పటిష్టం చేయడం వంటి అంశాలలో జాతీయ భద్రత పట్ల భారత్ దృఢమైన నిబద్ధతను ప్రపంచం కొనియాడే ఉదాహరణగా నిలిచిందని షా ఒక సామాజిక మాధ్యమం పోస్టులో పేర్కొన్నారు.

NSD

**DAY CRICKET - IND VS AFG**

లక్నోలో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా , ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో భారత్ 49.5 ఓవర్లలో అన్ని వికెట్లను కోల్పోయి 402 పరుగులు చేసింది. కాగా 403 పరుగుల లక్ష్యసాధనలో కడపటి వార్తలు అందే సమయానికి ఆఫ్ఘనిస్తాన్ జట్టు 14 ఓవర్లలో 2 వికెట్లను కోల్పోయి 80 పరుగులతో ఆడుతోంది. అంతకుముందు టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్థాన్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది.

NSD

**VAISHNAW-PUNE VISIT**

భారత్ ఒక ప్రధాన ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా ఎదిగిందని , ప్రస్తుతం ప్రపంచంలోనే ఆరవ అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ ఎగుమతిదారుగా నిలిచిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ రోజు పేర్కొన్నారు. పూణేలోని రంజన్‌గావ్ MIDCలో అమెరికాకు చెందిన 'జాబిల్' (Jabil) సంస్థ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచ స్థాయి

ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా మారిందని ప్రపంచవ్యాప్తంగా ఉన్న మార్కెట్లకు ఉత్పత్తులను ఎగుమతి చేస్తోందని తెలిపారు.

NSD

**INDIA-AFGHANISTAN ASSISTANCE**

భారత్ కాబూల్‌కు మరో 5 టన్నుల అత్యవసర మందులను పంపింది. ఆఫ్ఘనిస్థాన్ ప్రజల సంక్షేమం కోసం మానవతా సహాయం అందించడంలో మనదేశానికి ఉన్న నిరంతర నిబద్ధతను ఇది పునరుద్ఘాటిస్తుందని విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది.

NSD

**WAREHOUSING SYSTEM**

కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి రేపు న్యూఢిల్లీలో ఆహార ధాన్యాల నిల్వ కోసం స్మార్ట్ వేర్‌హౌసింగ్ వ్యవస్థను ప్రారంభించనున్నారు. గిడ్డంగుల నిర్వహణ పద్ధతులను బలోపేతం చేయడానికి ఆహార ధాన్యాల నిల్వ కార్యకలాపాలలో సామర్థ్యాన్ని పెంచడానికి , సాంకేతికత ఆధారిత సమీకృత పరిష్కారంగా ఈ స్మార్ట్ వేర్‌హౌసింగ్ వ్యవస్థను ప్రవేశపెడుతున్నారు.

NSD

**MANIPUR MILITANTS ARREST**

మణిపూర్‌లో భద్రతా దళాలు రాష్ట్రవ్యాప్తంగా ఉగ్రవాద నిరోధక , శాంతిభద్రతల కార్యకలాపాలను ముమ్మరం చేశాయి. వేర్వేరు ఆపరేషన్లలో ముగ్గురు ఉగ్రవాదులను అరెస్టు చేసి, 26 అక్రమ బంకర్లను ధ్వంసం చేశాయని అధికారులు

ఈరోజు తెలిపారు. ఇంఫాల్ వెస్ట్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ ఉగ్రవాదులను అరెస్టు చేశారు. వీరు పలు హింసాత్మక , నేర కార్యకలాపాలలో పాల్గొన్నారని పోలీసులు తెలిపారు.

NSD

**INDIA-AFGHANISTAN ASSISTANCE**

India has delivered another 5 tonnes of essential medicines to Kabul. External Affairs Ministry said that it reaffirms the country’s enduring commitment to providing humanitarian assistance for the well-being of the people of Afghanistan.

**DAY CRICKET - IND VS AFG**

In Cricket, India were for __ in __ overs against Afghanistan on the second, One Day International of the three match series in Lucknow. Earlier Afghanistan won the toss and elected to field first. Shubman Gill-led Men in Blue are currently leading the series 1-nil and will aim to clinch the series in today's clash. In the series opener played on June 13 in Dharamsala, hosts India won by *7* wickets in a rain-affected match.

**WAREHOUSING SYSTEM**

Union Minister of Consumer Affairs, Food and Public Distribution Pralhad Joshi will inaugurate the Smart Warehousing System for foodgrain storage in New Delhi tomorrow. The Smart Warehousing System is being introduced as an integrated technology-led solution to strengthen warehouse management practices and enhance efficiency across food grain storage operations. The Ministry of Consumer Affairs, Food and Public Distribution said that the launch reflects the Government’s continued emphasis on strengthening India’s food

security architecture through modern, technology-enabled and efficient public storage infrastructure. It added that the Warehousing system will incorporate advanced technologies including Artificial Intelligence, Internet of Things, automation and analytics to improve warehouse operations and strengthen governance mechanisms. The initiative is aimed at contributing towards creation of a modern warehousing ecosystem capable of supporting efficient foodgrain management and strengthening long-term food security outcomes. The Ministry further said that the initiative aligns with the Government's vision under Digital India, India AI Mission, PM Gati Shakti and Atmanirbhar Bharat.

**MANIPUR MILITANTS ARREST**

In Manipur, Security forces intensified counter insurgency and law enforcement operations across the state, arresting three militants and destroying 26 illegal bunkers in separate operations, said the officials today. The arrested militants, identified as active cadres of the banned People's Liberation Army and its political wing, Revolutionary People's Front, were arrested from different locations in Imphal West district. Police said they were allegedly involved in multiple violent and criminal activities. In Kamjong and Ukhrul districts, security forces demolished 26 bunkers allegedly used by armed groups. A binocular, 23 empty cartridge cases and eight live SBBL rounds were recovered during the operation.

**REV. NTA DG-NEET**

National Testing Agency (NTA) has urged parents and candidates to beware of scammers ahead of NEET examinations. In a social media post, NTA said that scammers on Telegram are running channels demanding money ranging from 14 thousand to 25 thousand rupees with claims of sharing the re-exam paper.

[V/C-PRIYA IN GNR MAIL]

It clarified that there is no leaked paper for the re-exam. It said that fake "proof" videos showing chats from before the exam are also being circulated. NTA also shared a video of its Director General Abhishek Singh explaining the reason behind blocking the access to the app in the country.

BYTE-<https://youtu.be/4xDWNodpCpk?si=WzJVXXIMXna95iGq>

Talking to media, Mr Singh said that NTA is committed to ensuring that no malpractice happens and assured that every question paper has been made in a complete secure manner. He said, the agency has added layers of security to ensure that nobody who is involved in setting up the question papers, translating, printing, moving or storing them till the date of the examination is compromised in any manner. With Rishu Jaiswal, Priya Mondal, Akashvani News, Delhi.

BYTE-ABHISHEK SINGH

<https://x.com/ANI/status/2066823502901162019?s=20>

**VAISHNAW-PUNE VISIT**

Union Minister for Electronics and Information Technology Ashwini Vaishnaw today said India has emerged as a major electronics manufacturing hub and is now the world's sixth-largest exporter of electronics. He was speaking after inaugurating the new manufacturing facility of US-based company Jabil at Ranjangaon MIDC in Pune, Mr Vaishnaw said that under the leadership of PM Modi, India has transformed into a global electronics manufacturing destination and is exporting products to markets across the world. He said the country aims to become the world's second-largest electronics exporter in the

coming years. The Minister said two semiconductor plants are currently under development in the country and the number will rise to four by the end of this year. He also announced plans to begin manufacturing mechanical precision parts in Pune to strengthen the electronics and semiconductor supply chain. Mr Vaishnaw credited Maharashtra Chief Minister Devendra Fadnavis for land reforms that have helped attract major investments to the state. Speaking on the occasion, Chief Minister Devendra Fadnavis said Maharashtra continues to lead the country's digital infrastructure growth, with nearly sixty per cent of India's data centre capacity located in the state. He said Maharashtra remains the preferred destination for technology and infrastructure investments. Mr Fadnavis also expressed confidence in the success of the Mumbai-Ahmedabad bullet train project, saying it will help create one of India's largest economic corridors. Referring to the upcoming Wadhvan Port project, he said it is expected to be among the world's ten biggest ports and will significantly boost transport, export-import activities and industrial growth in the region.

**REV BHUPENDER-DESERTIFICATION AND DROUGHT**

Union Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav today said that India has already brought 21.76 million hectares of land under restoration efforts against its target of restoring 26 million hectares by 2030. He said this while addressing the event to commemorate World Day to Combat Desertification and Drought 2026 in New Delhi. Speaking on the theme of this year’s observance, “Rangelands: Recognize. Respect. Restore.”, Mr Yadav said that rangelands and grasslands play an important role in biodiversity conservation, livestock-based livelihoods, regulation of the water cycle, carbon sequestration and climate resilience. He cited the India

Desertification and Land Degradation Atlas, and said that around 29 per cent of the country's geographical area is affected by land degradation and desertification. The Environment Minister added that India is restoring degraded land through initiatives such as Ek Ped Maa Ke Naam and projects supported by the Compensatory Afforestation Fund Management and Planning Authority -CAMPA. He informed that the Aravalli Green Wall Initiative has emerged as a significant landscape-level restoration program and has surpassed its annual targets in the financial year 2025-26. He also highlighted that Ramsar Sites or wetlands play an important role in managing flood water in cities and help store excess water, prevent areas from turning into dark zones and maintain land fertility. Emphasising the importance of natural farming, particularly in regions facing the risk of becoming dark zones and increasing soil salinity, Mr Yadav said that excessive use of urea and chemical fertilizers has led to a growing crisis. He noted that the continued degradation of soil health is gradually turning fertile land barren. He added that this emerging challenge not only threatens agricultural productivity but also raises serious concerns about long-term environmental sustainability. Mr Yadav said that the government's efforts to restore degraded land are not merely an act of serving nature but also a commitment to securing the future of humanity.

BYTE- BHUPENDER YADAV

https://x.com/byadavbjp/status/2067101665006903728?s=20

**SHAH-INDIA SECURITY**

Home Minister Amit Shah has said that over the past 12 years under the Government led by Prime Minister Narendra Modi, India has been rebuilt as a bastion of security that shields the citizens and unleashes

destruction upon its enemies. In a social media post, Mr Shah underlined that whether it is responding to enemies across border with the firepower of surgical strike, air strike and Operation Sindoor, abrogating Article 370, eradicating Naxalism or fortifying internal security with over 12 accords in the Northeast, India has set examples of its resolute commitment to national security for the world to admire.

**G7 GLOBAL STABILITY**

The G7 leaders have adopted a series of declarations focusing on global stability, security cooperation, and efforts to counter transnational organised crime. In their statement, the leaders welcomed the deal between the United States and Iran under US President Donald Trump. The leaders described the deal as an opportunity to reduce regional tensions and prevent Iran from acquiring nuclear weapons. They also emphasized the importance of safe maritime passage through the Strait of Hormuz and supported steps to strengthen regional security. In another declaration, the G7 pledged to intensify action against drug trafficking, describing it as a growing threat to national security, public health, and economic stability. Partner countries Brazil and South Korea also backed the initiative. The leaders noted that drug networks are increasingly sophisticated and operate across borders, driving corruption, violence, and illicit financial flows. To address this, they agreed on a coordinated, evidence-based approach targeting both supply and demand, with a strong focus on strengthening port and maritime security. They also proposed a G7 plus Ports Network to enhance intelligence sharing and disrupt trafficking routes, alongside deeper cooperation with international agencies such as INTERPOL and UNODC, and a stronger focus on tracing and recovering illicit financial assets. The G7 also reaffirmed its commitment to counter migrant

smuggling networks, calling them a serious transnational crime that endangers vulnerable people and undermines border security. The leaders stressed the need to dismantle organised criminal groups through stronger international cooperation, targeting not only their operational networks but also their online and financial systems. They further called for closer coordination with countries of origin and transit to prevent irregular migration and disrupt smuggling routes at their source.

**REV EVE PM G7 DAY 2**

Prime Minister Narendra Modi today addressed a crucial working session themed “Promoting balanced, inclusive and sustainable economic growth for the benefit of all” at the ongoing G7 Summit in Evian, France. In his address, the Prime Minister underscored the need for international financial institutions to develop mechanisms that impart economic resilience to developing countries. He also proposed connectivity projects linking Africa, Latin America and the Pacific Island countries. He also suggested the creation of International Mobilization Partnership for Accelerating Connectivity and Trade (IMPACT), in which G7’s capital, India’s talent and Global South’s ownership could be combined. During the session Mr Modi also highlighted that tangible growth leads to inclusion and well-being of the people and spoke about India’s growth story underpinned by “Sabka Sath, Sabka Vikas, Sabka Vishwas, SabkaPrayas”. The high-level session was attended by G7 member nations, partner countries, and key representatives from the International Monetary Fund and the OECD.

**PM G7 DAY 2 : TRUMP TALKS**

Prime Minister PM Modi is set to participate in a series of high-level outreach programmes today on the second day of his visit to Evian in

France for the ongoing G7 Summit. However, attention is firmly focused on his bilateral meeting with United States President Donald Trump, scheduled for this evening. This will be the first face-to-face interaction between the two leaders since their last meeting in Washington D.C. in February 2025. During the talks, both sides are expected to deliberate on ways to further strengthen India-US bilateral cooperation across multiple sectors, along with discussions on key regional and global issues of mutual interest. The meeting is being seen as strategically significant, as India continues to consolidate its position as a major global power, with New Delhi playing an increasingly active role in shaping responses to global challenges. India's expanding diplomatic engagement is reflected in its growing participation in major international forums and consultations. Prime Minister will also attend a working session themed "Promoting balanced, inclusive and sustainable economic growth for the benefit of all." The session will include G7 member countries, partner nations, as well as representatives from the International Monetary Fund and the OECD. Besides his meeting with the US President Mr Donald Trump, he will participate in a working lunch on "Ensuring the safe, rapid and effective deployment of artificial intelligence." The meeting will bring together G7 leaders, partner countries, and chief executive officers of leading artificial intelligence companies to discuss the future of digital innovation and responsible AI development. On the sidelines of the Summit, PM Modi is also scheduled to hold bilateral meetings with European Commission President Ursula von der Leyen and German Chancellor Friedrich Merz. Meanwhile, on the previous day, the Prime Minister held a series of bilateral engagements with several world leaders. These included talks with Canadian Prime Minister Mark Carney, United Kingdom Prime Minister Keir Starmer, and President of the United Arab Emirates Sheikh Mohamed bin Zayed Al Nahyan. He

also met Kenyan President William Ruto, Egyptian President Abdel Fattah El-Sisi, Japanese Prime Minister Sanae Takaichi, and South Korean President Lee Jae-Myung

**PM-DEFENCE**

Prime Minister Narendra Modi has highlighted that India’s defence capabilities have witnessed significant transformation over the last decade, guided by the vision of self-reliance and powered by innovation, technology and indigenous manufacturing. Sharing a thread of MyGov on his social media account, Mr Modi explained how the Country has strengthened its defence capabilities across air, land and sea, advanced indigenous technologies and built a stronger foundation for self-reliance and national security. He said that this gives a glimpse of the strides India has made in the defence sector over the last 12 years.